పత్రికాప్రకటన  కాకినాడ, 28.12.2018.

కుల వృత్తులతో జీవనం గడిపే పేదవారికి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఋణాలు మంజూరు చేస్తుందని వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలని సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు.శుక్రవారం నాడు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన 3వ విడత పేదరికం పై గెలుపు కార్యక్రమంలో ఎమ్.ఎల్.ఎ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి డా.బి.ఆర్.అంబేద్కర్, బాబు జగజీవనరామ్ , జ్యోతి బాఫూలే చిత్రపటాలకు పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేదరికంపై గెలుపు 3వ విడత కార్యక్రమం నిర్వహిస్తున్నామని గతంలో ఇంత టెక్నాలజీ వుండేదికాదని ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ప్రతి ఇంటికి తెలిసేలా సమాచారం ఇస్తున్నామన్నారు. కులవృత్తులు చేసే లబ్దిదారుల అవసరాల మేరకు వారు కోరుకొన్న పరికరాలు ఆధరణ పథకంలో అందజేస్తున్నామన్నారు. మొదటి విడత కార్యక్రమంలో 1136 మంది లబ్దిదారులకు 46కోట్ల 8లక్షలు, రెండవ విడతలో 936 మందికి 17కోట్ల 36లక్షలు, 3వ విడత లో 2084 మంది 10కోట్ల 64లక్షల 86వేలు పంపిణీ చేసామన్నారు. 3వ విడత పేదరికంపై గెలుపు కార్యక్రమంలో ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 203మందికి 4కోట్ల 6లక్షల 48వేలు, ఎస్.టి కార్పోరేషన్ ద్వారా 3గురికి 3లక్షలు బిసి కార్పొరేషన్ ద్వారా 69మందికి 42లక్షల 45వేలు, కాపు కార్పొరేషన్ ద్వారా 147మందికి 98లక్షల 45వేలు, బిసి ఫెడరేషన్ ద్వారా 15మందికి 15లక్షలు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 33మందికి 65లక్షల 50వేలు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ వారికి 4గురికి 9లక్షలు ఆధరణ పథకంలో 210మందికి 23లక్షల 16వేలు మొత్తం 684మందికి 6కోట్ల 63లక్షల 4వేల రూపాయలు అందజేసామన్నారు. మహిళా గ్రూపులకు బ్యాంకులింకేజ్ 140 గ్రూపులు 1400 మందికి 4కోట్ల 26లక్షల 60వేలు మొత్తం లబ్దిదారులు 2084మందికి 10కోట్ల 64లక్షల 86వేలు రుణాలు అందజేసారు. రాష్ట్రంలో కాకినాడను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దబోతున్నామని ఎమ్.ఎల్.ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్సి చిక్కాలరామచంద్రరావు మాట్లాడుతూ 3వ విడత పేదరికంపై గెలుపు కార్యక్రమంలో ఆధరణ పథకంలో కుట్టు మిషన్లు 92, జిగ్ జాగ్ మిషన్లు 32, మిల్క్ కేన్లు 8, వాషింగ్ మిషన్లు 54, కత్తర్లు 2, ఇస్త్రీ బల్లలు తదితర పరికరాలు అందజేసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుంకరపావని తిరుమల కుమార్ మాట్లాడుతూ చేతికులవృత్తుల వారికి ఆధరణ పథకంలో పనిముట్లు అందజేసి దారిద్ర రేఖకు దిగువనున్న వారికి ఆదుకుంటుందన్నారు. కార్పొరేషన్ లో డ్వాక్రా మహిళలకు ఎక్కువ రుణాలు అందజేసిన బ్యాంకర్లు జీవి నరశింహచారీ యానియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీనివాసరావు, ఇండియన్ ఓవరీస్ బ్యాంకు బిజీఆర్ నాయుడు, కార్పొరేషన్ బ్యాంకు కె.పార్వతి, ఎస్.బిఐ జిల్లా పరిషత్ బ్రాంచ్ డి.సౌజన్య, సిండికేట్ బ్యాంక్ మేనేజర్లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్, ఐసిడిఎస్ పిడి సుఖజీవనబాబు, డిప్యూటీ మేయర్ కాళ్లసత్తిబాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)